ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
శనివారం 30, మే 2026 www.prajajyothinews.com పేజీలు :10

# కాంట వేస్తలేరు... తిప్పలు తప్పడం లేదు



కథలాపూర్, మే 29(ప్రజాజ్యోతి): రైతులకు వడ్ల కొనుగోలు తిప్పలు తప్పడం లేదు. చేతికొచ్చిన పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాల కు తెచ్చి నెల దాటినా కొనడం లేదంటూ రైతన్నలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన




# ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని పారదర్శకంగా , నిష్పాక్షికంగా నిర్వహించాలి
- ప్రతి ఇంటికి బీఎల్వో చేరుకొని పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలి
- డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి
- అభ్యంతరాలు, క్లెయిమ్‌లపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించాలి
-. రాజకీయ పార్టీలతో నిరంతర సమన్వయం కొనసాగించాలి
- ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ లతో వీడియా కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన సీఈఓ

పెద్దపల్లి, ప్రతినిధి మే-29 ప్రజా జ్యోతి;
ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం, మ్యాపింగ్ పురోగతిని సమీక్షించారు. జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ 1950 నుంచి ఇప్పటి వరకు దాదాపు 10 సార్లు ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో గతంలో 2002లో ఎస్ఐఆర్ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, డబుల్ ఎంట్రీల తొలగింపు జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించనున్నట్లు చెప్పారు. జూన్ 24 నుండి జూలై 25 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను

# బిజిగిరీషరీఫ్ దర్గాను సందర్శించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



జమ్మికుంట, మే29 ( ప్రజాజ్యోతి ): జమ్మికుంట మండలం బిజిగిరీషరీఫ్ దర్గాను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా మత పెద్దలు, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. దర్గా ప్రాంగణంలో ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే అక్కడి పరిస్థితులను పరిశీలించి, భక్తులకు అవసరమైన సౌకర్యాలపై మత పెద్దలతో మాట్లాడారు. బిజిగిరీషరీఫ్ దర్గా ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన స్థలమని పేర్కొన్న ఎమ్మెల్యే, దర్గా అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ,

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే -29(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లాలో జూన్ 2వ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై జిల్లా ఎస్పీ మహేష్ బి గితే, సంబంధిత అధికారులతో శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.

# పీఎంజే రాబరీ కేసులో సంచలన మలుపు

- కాల్పులు, దోపిడీకి సూత్రధారి సుభోధ్ సింగ్ అరెస్ట్
- బిహార్ జైలు నుంచి పీటీ వారెంట్‌పై కరీంనగర్‌కు తరలింపు



# మహిళలకు వి.వి.ఆర్ ఫౌండేషన్ ముందడుగు

**– వెలిచాలలో ఉచిత కంప్యూటర్ శిక్షణ ప్రారంభం**

**– సద్వినియోగం చేసుకోవాలన్న సర్పంచ్ నర్సింగారావు**





**రామడుగు, మే 29(ప్రజా జ్యోతి)** గ్రామ మహిళలకు వి వి ఆర్ ఫౌండేషన్ ముందడుగు వేసింది. గ్రామంలో ఉన్నటువంటి మహిళలకు నైపుణ్యాన్ని పెంపొందించేందుకుగాను ఉచిత కంప్యూటర్ శిక్షణకు వివిఆర్ ఫౌండేషన్ ప్రత్యేక చొరవ చూపారు. ఈ సందర్భంగా శుక్రవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ మహిళలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని సర్పంచ్ వీర్ల నర్సింగరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీర్ల నర్సింగ రావు మాట్లాడుతూ గ్రామంలోని మహిళలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ అవకాశం కల్పించిన వీర్ల వెంకటేశ్వరరావు కి, ఎ.ఎ= ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశం వినియోగించుకొని మహిళలు విద్యార్థినిలు భవిష్యత్తులో ఉన్నత స్థాయిని చేరుకోవాలని ఉద్యోగ ఉపాధి అవకాశాల వైపు నడిచేలా ఉండాలని భవిష్యత్తులో కూడా ఇలాంటి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్ రావు, ఉప సర్పంచ్ ఎల్లమల్ల వసంత, వార్డు సభ్యులు, వీర్ల సంజీవరావు గారు, వి వి ఆర్ ఫౌండేషన్ డైరెక్టర్ బంధారపు అజయ్ కుమార్ గౌడ్, గ్రామ మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# క్రీడల ద్వారా స్నేహ పూర్వక సంబంధాలు పెరుగుతాయి

**చొప్పదండి, మే 29(ప్రజాజ్యోతి):** క్రీడల ద్వారా స్నేహపూర్వక బంధాలు పెరుగుతాయని ఎస్ఐ నరేష్ రెడ్డి పేర్కొన్నారు. చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ క్రీడా మైదానం ఆవరణలో శుక్రవారం చొప్పదండి ఫోటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేడిపల్లి రూపాదేవి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా స్థాయి ఫోటో ,వీడియో గ్రాఫర్ క్రికెట్ పోటీలను ఎస్ఐ ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నిరంతరం శుభకార్యాలు, ఫోటోలు, వీడియోలు తీస్తూ బిజీ బిజీగా ఉండే ఫోటో వీడియో గ్రాఫర్లు ఐక్యంగా ఉండాలని ఉద్దేశంతో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెలమ మల్లారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస –గంగయ్య , కౌన్సిలర్ రాజశేఖర్ ,తెలంగాణ రాష్ట్ర ఫోటో, వీడియో గ్రాఫర్ ల సంఘం ప్రధాన కార్యదర్శి సిరి రవి ,కరీంనగర్ , పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తుమ్మ చందు, విజయ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి బొంగోని మధుసూదన్ నాయకులు వడ్లూరి శ్రీనివాస్ ,కొత్త గంగారెడ్డి, ,వడ్లూరు శ్యాం కుమార్ , మల్లేశం పిట్టల శ్రావణ్ పిట్టల సందీప్, చొప్పదండి ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ బొడిగె అజయ్ కుమార్ గౌడ్ , ఉపాధ్యక్షుడు నెల్లి శేఖర్ ,ప్రధాన కార్యదర్శి అనుమాండ్ల మహేష్ ,కోశాధికారి సింహాచలం విశ్వమోహన్ ప్రచార కార్యదర్శి వడ్లూరు శశి, సభ్యులు తాటిపల్లి శివ, సిరిపురం శ్రీనివాస్ ,సామర్లపల్లి సుధాకర్, నాంపల్లి నరేష్ ,తెలుకుంట వేణు, పెద్ది శ్రీనివాస్, గజ్జల రమేష్, శేఖర్, వంశీ ,మహేష్, శ్యామ్ సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో వడ్ల కొనుగోళ్లు పూర్తి చేసిన గూడెం గ్రామం



**ముస్తాబాద్, మే 29 ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా వడ్ల కొనుగోలు పూర్తిచేసిన గ్రామంగా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామం నిలిచింది. మొత్తం 33 వేల క్వింటాళ్ల వడ్ల కొనుగోళ్లు విజయవంతంగా పూర్తికావడంతో హమాలి సోదరులకు గ్రామ సర్పంచ్ తాటిపల్లి శంకర్ ఆధ్వర్యంలో చిరు సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, ఎంఆర్వో, ఐకేపీ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొని హమాలీల సేవలను అభినందించారు. రైతుల సహకారం, అధికారుల సమన్వయం, హమాలీల కష్టపడి పనిచేయడం వల్లే కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఐకేపీ సిబ్బంది, మాజీ ఎంపిటీసీ బొప్పా శ్రీధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టి చిట్టినేని అంజన్నరావు, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక.

**– అధ్యక్షులు ఐదరి శ్రీనివాస్.**



**కోనరావుపేట, మే.29(ప్రజాజ్యోతి)** కోనరావు పేట మండలం మర్దనపేట గ్రామంలో ని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఐదరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా బొజ్జం మల్లేశం,కార్యవర్గ సభ్యులుగా బాలకృష్ణ ,అభిరావు ,అనిల్, పరశురాములు ,మల్లేశం, మల్లయ్య ,లక్ష్మణ్ గౌడ్, పరశురాములు ,సంతోష్, ముత్తయ్య ,ఆంజనేయులు, రావ ఎస్వామి, శంకరయ్య ,లను ఎన్నుకున్నారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీ సభ్యులను ప్రకటించారు. ఆలయ అభివృద్ధి పూజా కార్యక్రమాల నిర్వహణకు కృషి చేస్తామని కమిటి సభ్యులు తెలిపారు. ఎన్నికైన కమిటీ సభ్యులకు సర్పంచ్ గాద పాక దీపిక వెంకటేష్, ఉప సర్పంచ్ బోనాల పునీత్, మాజీ సర్పంచ్ వంశీ కృష్ణారావు, రవి, ఆంజనేయులు ,రామచంద్రం, విజయ్ ,శ్రీని వాస్ ,పాల్గొని శుభాకాంక్షలు తెలుపుతూ నూతన కమిటీ ఆధ్వర్యంలో దేవస్థానం మరింత అభివృద్ధి కి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## వివోఏ ల నాలుగవ రోజు నిరవధిక సమ్మె

**–సమ్మెకు సంఘీభావం తెలిపిన టీఆర్ఎస్ నాయకులు..**



**గంభీరావుపేట మే 29 (ప్రజా జ్యోతి):** గంభిరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం నాలుగవ రోజు విఓఏల నిరసన దీక్షకు తెలంగాణ రాష్ట్ర రక్షణ సేన (టిఆర్ఎస్) గంభీరావుపేట మండల ఇన్చార్జిలు సుధాకర్ శర్మ, కూర సురేష్, వరద సతీష్, సుమలత శర్మ లు సంఘీభావం తెలిపారు. వారు మాట్లాడుతూ, వివో ఏలకు వారి యొక్క ఉద్యోగ భద్రత మరియు కనీస వేతనం 20,000 వంటి డిమాండ్ల కొరకు జీవో(58)ను సవరించి సెల్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చెయ్యాలి. మరియు గుర్తింపు పొందిన వివో ఏ లను సీసీ లు గా పదోన్నతి కల్పిస్తూ ఆరోగ్య భద్రత పట్ల బీమా సదుపాయం కల్పించాలని కోరారు. మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేం దుకు కృషి చేస్తామన్నారు. అనంతరం వివో ఏ లకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలోఉపాధ్యక్షురాలు మమత,కార్యదర్శి కీర్తి, కోశాధికారి భారతి, సహాయ కార్యదర్శి, ఇస్లావత్ పద్మ, మంజుల రజిత మయూరి లక్ష్మి, శిరీష, సంతోష, మేర పద్మ , పద్మా ,మల్లీశ్వరి, నవీన పాల్గొన్నారు.

## భజన ప్రదర్శనలో శ్రీ జ్ఞాన సరస్వతి భజన బృందం




**చొప్పదండి, మే 29 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ కళాభారతిలో ప్రవీణ్ సల్వాజీ మ్యూజికల్ గ్రూప్ వారి ఆధ్వర్యంలో గురువారం రాత్రి నిర్వహించిన మహిళా భజన మహోత్సవములో చొప్పదండి శ్రీ జ్ఞాన సరస్వతి భజన బృందం పాల్గొంది. ప్రధాన సభ్యురాలు దండే రమాదేవి రవీందర్ ఆధ్వర్యంలో 31 మంది భజన సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జీనియస్ బుక్ రికార్డ్ కోసం తెలంగాణ రాష్ట్ర భాషా సంస్కృతిక శాఖ సౌజన్యంతో ఈ ఆధ్యాత్మిక భజన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాయకుడు చీకట్ల లచ్చయ్య, జయప్రద, విజయలక్ష్మి, విజయ, రమాదేవి, విజయలక్ష్మి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు అరటి పండ్లు, మజ్జిగ ప్యాకెట్స్ పంపిణి



**తంగళ్ళపల్లి మే 29 (ప్రజా జ్యోతి)** తంగళ్ళపల్లి మండలం రామచంద్రపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలకు అరటి పండ్లు మరియు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలీల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, ఉపాధి హామీ కూలీలు తీవ్ర ఎండలో శ్రమిస్తున్నారని వారికి తాగునీరు,మజ్జిగ వంటి అవసరాలను అందించడం సామాజిక బాధ్యత అని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంధం శ్రీనివాస్, ఉప సర్పంచ్ పొన్నాల నర్సింహులు వార్డు సభ్యులు గడ్డం లహరి,గంధం లక్ష్మి,పత్యం శేఖర్,పొన్నాల అమృత,పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు దాకూరి మాధవరెడ్డి,స్థానిక నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రీడల ద్వారా స్నేహ పూర్వక సంబంధాలు పెరుగుతాయి



**చొప్పదండి, మే 29(ప్రజాజ్యోతి):** క్రిడల ద్వారా స్నేహపూర్వక బంధాలు పెరుగుతాయని ఎస్ఐ నరేష్ రెడ్డి పేర్కొన్నారు. చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ క్రీడా మైదానం ఆవరణలో శుక్రవారం చొప్పదండి ఫోటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేడిపల్లి రూపాదేవి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా స్థాయి ఫోటో ,వీడియో గ్రాఫర్ క్రికెట్ పోటీలను ఎస్ఐ ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నిరంతరం శుభకార్యాలు, ఫోటోలు, వీడియోలు తీస్తూ బిజీ బిజీగా ఉండే ఫోటో వీడియో గ్రాఫర్లు ఐక్యంగా ఉండాలని ఉద్దేశంతో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెలమ మల్లారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస –గంగయ్య , కౌన్సిలర్ రాజశేఖర్ ,తెలంగాణ రాష్ట్ర ఫోటో, వీడియో గ్రాఫర్ ల సంఘం ప్రధాన కార్యదర్శి సిరి రవి ,కరీంనగర్ , పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తుమ్మ చందు, విజయ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి బొంగోని మధుసూదన్ నాయకులు వడ్లూరి శ్రీనివాస్ ,కొత్త గంగారెడ్డి, ,వడ్లూరు శ్యాం కుమార్ , మల్లేశం పిట్టల శ్రావణ్ పిట్టల సందీప్, చొప్పదండి ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ బొడిగె అజయ్ కుమార్ గౌడ్ , ఉపాధ్యక్షుడు నెల్లి శేఖర్ ,ప్రధాన కార్యదర్శి అనుమాండ్ల మహేష్ ,కోశాధికారి సింహాచలం విశ్వమోహన్ ప్రచార కార్యదర్శి వడ్లూరు శశి, సభ్యులు తాటిపల్లి శివ, సిరిపురం శ్రీనివాస్ ,సామర్లపల్లి సుధాకర్, నాంపల్లి నరేష్ ,తెలుకుంట వేణు, పెద్ది శ్రీనివాస్, గజ్జల రమేష్, శేఖర్, వంశీ ,మహేష్, శ్యామ్ సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ బ్రిడ్జ్ సైడ్ వాల్‌ను వెంటనే పునరుద్ధరించాలి



**చొప్పదండి ,మే 29 (ప్రజాజ్యోతి):** చొప్పదండి – ధర్మారం రాష్ట్ర రహదారిపై మర్లవాడ వద్ద ఉన్న ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ బ్రిడ్జ్ సైడ్ వాల్ కూలిపోయి ప్రమాదకరంగా మారిందని, దానిని యుద్ధప్రాతిపదికన వెంటనే పునరుద్ధరించాలని బిజెవైయం జిల్లా నాయకులు సంగ నరేష్ డిమాండ్ చేశారు. ఈ విషయమై ఆయన శనివారం సంబంధిత అధి, కారి నరేష్‌తో ఫోన్ ద్వారా మాట్లాడి పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా సంగ నరేష్ మాట్లాడుతూ చొప్పదండి – ధర్మారం ప్రధాన రహదారి గుండా నిత్యం వేలాది వాహనాలు, ప్రయాణికులు రాక పోకలు సాగిస్తుంటారని తెలిపారు. మర్లవాడ వద్ద ఉన్న కెనాల్ బ్రిడ్జ్ సైడ్ వాల్ దెబ్బతినడం వల్ల రాత్రి వేళల్లో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వాహనాలు కెనాల్‌లోకి దూసుకెళ్లి పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయాణికుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని, అధికారులు స్పందించి వెంటనే బ్రిడ్జ్ సైడ్ వాల్ మరమ్మతు పనులను చేపట్టాలని కోరారు. దీనిపై ఏ ఈ ఈ నరేష్ సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

# బిజిగిరీషరీఫ్ దర్గాను సందర్శించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, మే29 (ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలం బిజిగిరీషరీఫ్ దర్గాను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా మత పెద్దలు, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. దర్గా ప్రాంగణంలో ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే అక్కడి పరిస్థితులను పరిశీలించి, భక్తులకు అవసరమైన సౌకర్యాలపై మత పెద్దలతో మాట్లాడారు. బిజిగిరీషరీఫ్ దర్గా ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన స్థలమని పేర్కొన్న ఎమ్మెల్యే, దర్గా అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని మతాల పట్ల గౌరవ భావనతో ముందుకు సాగడం సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు అనుగుణంగా దర్గాలో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మత పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గంగాడి తిరుపతి రెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన ఓడితల ప్రణవ్ బాబు



**వీణవంక, మే 29(ప్రజాజ్యోతి )** వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఓడితల ప్రణవ్ బాబు వారి నివాసానికి వెళ్లి దంపతులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి తిరుపతి రెడ్డి ఎన్నో సంవత్సరాలుగా చేసిన సేవలు అభినందనీయమని కొనియాడారు. ప్రజా సేవలో ఆయన చూపుతున్న నిబద్ధత యువ నాయకులకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్, నాయకులు నల్ల కొండల్ రెడ్డి, ఆవాల రామకృష్ణ తదితరులు పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు సన్మానం



**జమ్మికుంట, మే29 ( ప్రజాజ్యోతి ):** హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే, కరీంనగర్ పార్లమెంట్ పీసీసీ సమన్వయకర్త కూన శ్రీశైలం గౌడ్ ను శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ఇంగిలే రామారావు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ బాబు మాట్లాడుతూ, సార్ కార్యక్రమంపై గ్రామ గ్రావాన అవగాహన కల్పిస్తామని, పోలింగ్ బూత్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు.. రావ ారావు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సార్ కార్యక్రమంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుమార్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత, మాజీ ధర్మకర్త గొడిశాల పరమేష్, జిల్లా కార్యదర్శి రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మహేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# బొంతుపల్లిలో పైప్ కల్వర్ట్ పనులకు శ్రీకారం

### – రైతులకు ప్రయోజనం చేకూరేలా అభివృద్ధి పనులు: సర్పంచ్ బావు సంపత్



**వీణవంక, మే 29(ప్రజాజ్యోతి )** వీణవంక మండలంలోని బొంతుపల్లి గ్రామంలో పైప్ కల్వర్ట్ నిర్మాణ పనులను సర్పంచ్ బావు సంపత్, ఉప సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బావు సంపత్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వ పెద్దల దృష్టికి 2024 నవంబర్ 23న పలు సమస్యలను తీసుకెళ్లామని తెలిపారు. అందులో భాగంగా పైప్ కల్వర్ట్ నిర్మాణానికి రూ. 8 లక్షలు మంజూరై, 2025 సెప్టెంబర్ 18న పరిపాలనా అనుమతులు లభించాయని చెప్పారు. ఈ కల్వర్ట్ నిర్మాణం పూర్తయితే సుమారు 60 ఎకరాల వ్యవసాయ భూములకు రాకపోకలు సులభమవడంతో రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. మాజీ ఉప సర్పంచ్ చదువు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పనులకు నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి, హుజురాబాద్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు కు రైతుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో పార్టీలకు అతీతంగా సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని పేర్కొంటూ, గ్రామ అభివృద్ధి కోసం కనీసం రూ. 50 లక్షల ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చదువు నర్సింహా రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కే. రజిత, కాంగ్రెస్ నాయకులు చదువు జైపాల్ రెడ్డి, రైతులు తాటికొండ గోవిందాచారి, రమేష్, పొన్నాల లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

# విత్తన ,ఎరువుల దుకాణాలపై టాస్క్ ఫోర్స్ ఆకస్మిక తనిఖీలు.



**ఎండపల్లి, మే29, ప్రజాజ్యోతి** మండల పరిధిలోని పలు విత్తన , ఎరువుల దుకాణాలపై జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ బృందం అకస్మిక తనిఖీలు నిర్వహించారు, వానాకాలం సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో , రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు సకాలంలో ప్రభుత్వ ధరలకు అందుబాటులో ఉండేలా చూడడం , నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టడం ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశం అని అధికారులు తెలిపారు,జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ ఆధ్వర్యంలో, రాజుల నాయుడు ఏడిఏ,మండల వ్యవసాయ అధికారి కే మహేష్ ,వెల్గటూర్ శ్రీ సాయి కిరణ్ లతో కలిసి తనిఖీలు నిర్వహించి,. స్టాక్ రిజిస్టర్లు, నిల్వల వివరాలు, ధరల పట్టికలు, బిల్లు బుక్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణదారులు లైసెన్స్ కలిగిన కంపెనీల విత్తనాలు ఎరువులు పురుగుల మందులు మాత్రమే అమ్మాలని ధరలు స్టాక్ బోర్డులను షాప్ ముందర ఏర్పాటు చేయాలని , రైతులకు ప్రతి కొనుగోలుకు బిల్లు జారీ చేయాలని, దుకాణదారులకు టాస్క్ ఫోర్స్ బృందం సూచించింది, అదేవిధంగా నకిలీ విత్తనాల విక్రయం యూరియా ఎరువుల అక్రమ నిల్వలు మళ్లింపు ఇతర ఉల్లంఘనలు గుర్తించిన పక్షంలో చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, రైతులు విత్తనాలు లేదా ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని నకిలీ విత్తనాలు అధిక ధరలకు అక్రమ నిల్వలకు సంబంధించి సమాచారాన్ని తెలిసిన వెంటనే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని జిల్లా వ్యవసాయ అధికారి, రైతులను కోరారు

# రైతులకు రసీదులు ఇవ్వాల్సిందే: తహశీల్దార్ సుజాత



**బీర్‌పూర్, మే 29 (ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలోని ఫెర్టిలైజర్ షాపుల్లో వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు టాస్క్‌ఫోర్స్ బృందంగా ఏర్పడి సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. దుకాణాలలోని రికార్డులను, స్టాక్‌ను పరిశీలించిన అధికారులు, రైతులకు విక్రయించే ప్రతి వస్తువుకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని స్పష్టం చేశారు. బిల్లులు లేని విత్తనాలు, రసాయనాలు, ఎరువులు అమ్మవద్దని, ముఖ్యంగా నిషేధిత కలుపు మందులను తట్టుకునే పత్తి విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మండల తహశీల్దారు సుజాత, ఏవో తిరుపతి, ఏఈఓ వినోద్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంట వేస్తలేరు... తిప్పలు తప్పడం లేదు



**కథలాపూర్, మే 29(ప్రజాజ్యోతి):** రైతులకు వడ్ల కొనుగోలు తిప్పలు తప్పడం లేదు. చేతికొచ్చిన పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చి నెల దాటినా కొనడం లేదం టూ రైతన్నలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్మడానికి అన్నదాతలు ఆపసోపాలు పడుతున్నారు. ఒకవైపు ఉదయం తీవ్ర మండుటెండలు సాయంత్రం ఆకాశం మేఘావృతం అవుతుండటంతోపాటు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు తడిసిపోతుందని అన్నదాత ఆందోళన చెందుతున్నారు. దాదాపు 80 శాతం కొనుగోలు పూర్తి అయింది అని అధికారులు చెబుతున్న కొనుగోలు కేంద్రాలకు ఊహించిన దాని కంటే ఎక్కువ ధాన్యం రావడంతో జాప్యం జరుగుతోంది. ఇటీవల కురిసిన అకాల వర్షానికి ధాన్యం తడిసి మొలకలొస్తున్నాయి. దీనికితోడు తేమ పేరుతో కేంద్రాల నిర్వాహకులు అధిక తూకం వేస్తుండటంతో కర్షకులు నష్టపోతున్నారు.



**పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదు.**

నా పేరు వంగ గంగమల్లయ్య కథలాపూర్ మండలం తాండ్రియాల గ్రామం. మాయిశ్చర్ వచ్చి నెల రోజులు గడుస్తున్న చిట్టీల పేరుతో తూకం ఆలస్యం చేస్తున్నారు. రోజు పొద్దుగాల అచ్చుడు. పగటిలీ పోయి తిని అచ్చుడు. రాత్రి మళ్ల ఇంటికి పోవుడు. ఇంటికి పోయినా భయమే సార్. అడ్లు ఏమైనయో.. గాలిదుమారం గిట్ట అచ్చెనా.. అన్న రందితోటే పండు డు అయితంది. తిన్న తిండి పెయిన పడ్తలేదు. కంటి నిండ నిద్ర వస్తలేదు. మరోవైపు హమాలీ, లారీల కొరత అంటూ సాకులు చెబుతున్నారు. వడ్లు ఎండకు ఎండి వరి ప్యాలాలు అయ్యేలా ఉన్నాయి. తరుగు పేరిట సంచికి 2, 3 అంటూ కిలోలు కోత పెడుతున్నారు. పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. నెల రోజులుగా పడిగాపులు కాస్తున్న.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి రూ.8 లక్షల విరాళ నిధి ఫిక్స్‌డ్ డిపాజిట్

### – అన్నప్రసాద వితరణ కోసం దాతల సహకారంతో శాశ్వత నిధి ఏర్పాటు




**రాయికల్, మే 29 (ప్రజా జ్యోతి)** శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి ఏటా నిర్వహించే జాతర ఉత్సవాల్లో భాగంగా జరిగే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి దాతలు అందించిన విరాళాలను శాశ్వత నిధిగా భద్రపరిచారు. శ్రీ చెన్నమనేని విష్ణువర్ధన్ రావు, వంశవర్ధన్ రావు ఆధ్వర్యంలో దాతలు అందించిన రూ. 8 లక్షల విరాళాలను శుక్రవారం వారం రోజు కేడీసీసీ బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయడం జరిగింది. ఈ నిధి ద్వారా భవిష్యత్తులో కూడా జాతర ఉత్సవాల సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను నిరంతరంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ నాగిరెడ్డి, కోశాధికారి బొర్డులో మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ సామల్ల లావణ్య వేణు, మాజీ ఎంపీటీసీ కొప్పుల రాధా ఆదిరెడ్డి, కనపర్తి శ్రీనివాస్ అయ్య రామకృష్ణ పంతులు, దాతలు నాయిని రమేష్ గౌడ్, సంద రాధా తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఔదార్యం

### – మోకాలి ఆపరేషన్‌కు 1.5 లక్షల ఎల్ ఓ సి మంజూరు చేసిన మంత్రి అడ్లూరి.

### – స్థానిక నాయకులతో కలిసి దేవేందర్ ను పరామర్శించిన ఏఎంసీ చైర్మన్

**గొల్లపెల్లి మే 29 (ప్రజాజ్యోతి)** గత కొంతకాలంగా మోకాలి నొప్పులతో బాధపడుతున్న బండి దేవేందర్‌కు ప్రభుత్వం అండగా నిలిచింది గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామానికి చెందిన బండి దేవేందర్ గత కొంతకాలంగా మోకాలి నొప్పితో బాధపడుతు పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందినా ఫలితం లేకపోయింది. వైద్యుల సూచన మేరకు శస్త్రచికిత్స అవసరమైంది ఈ విషయాన్ని గొల్లపల్లి ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు వెంటనే స్పందించిన మంత్రి రూ. 1. 5 లక్షల ఏల్ ఓ సి మంజూరు చేశారు ప్రభుత్వ ఆర్థిక సహాయంతో దేవేందర్ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో ఇటీవల మోకాలి శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయి స్వగృహానికి చేరుకున్న నేపథ్యంలో ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్ శుక్రవారం స్థానిక కాంగ్రెస్



నాయకులతో కలిసి బండి దేవేందర్‌ను పరామర్శించారు దేవేందర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేస్తూ త్వరితగతిన పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారికి దేవేందర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు ఏఎంసీ చైర్మన్ వెంట ఉప సర్పంచ్ ముత్యాల స్వామి మాజీ ఉప సర్పంచ్ బేరా కిషోర్ నాయకులు సిద్దెంకి రమేష్ మద్దెల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు

# రాయికల్‌లో మహిళా సంఘాలకు రూ.5 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు





**రాయికల్, మే 29 (ప్రజా జ్యోతి)** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాయికల్ మండలంలోని పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయంలో శుక్రవారం బ్యాంకు లింకేజీ గ్రౌండింగ్ మేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 36 స్వయం సహాయ మహిళా సంఘాలకు రూ. 5 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మహిళా సంఘాలు ఈ రుణాలను సద్వినియోగం చేసుకొని వివిధ ఆదాయ అభివృద్ధి యూనిట్లు ఏర్పాటు చేసి ఆర్థిక పరిపుష్టిని సాధించాలని సూచించారు. మహిళా సంఘాలకు అందిస్తున్న ఈ రుణాలకు వడ్డీ లేకుండా సౌకర్యం కల్పించబడిందని తెలిపారు. అలాగే ప్రతి సభ్యురాలికి రూ. 2 లక్షల వరకు లోన్ బీమా, రూ. 10 లక్షల వరకు ప్రమాద బీమా వర్తిస్తాయని వివరించారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నరహరి, టీజీపీ అల్లీపూర్ బ్యాంకు మేనేజర్ రాజేష్, యూబీఐ ఇటిక్యాల్ బ్యాంకు మేనేజర్ వినయ్, యూబీఐ రాయికల్ బ్యాంకు మేనేజర్ నరేష్, ఎస్బీఐ ఫీల్డ్ ఆఫీసర్ సంతోష్ పాల్గొన్నారు. అలాగే అన్ని గ్రామాల వీవో అధ్యక్షులు, వీవోఏలు హాజరయ్యారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కొనరావుపేట, మే .29(ప్రజా జ్యోతి)** కొనంాావుేఎ ట మండలం సు ద్దాల గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులు ఆత్మీయంగా కలుసుకున్నారు. శుక్రవారం 2002 - 03 లో చదివిన పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఎస్ ఎస్ సి విద్యార్థుల కలయిక ఒక పండగ వాతావర ణంలా ఉందని ముచ్చటించుకుంటూ ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకు న్నారు. పాఠశాలలో గడిపిన పాత విషయాలను నెమరు వేసుకు న్నారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. సమాజం లో ఉపాధ్యాయుల ఘనత చాలా గొప్పదని, దిశా నిర్దేశం చేసేవారు ఈ గురువులని గురువుల గొప్పతనం గురించి తెలిపారు. గురువు అంటే మన మన సులో ఉండే మూఢనమ్మకాలను, భయాలను తొలగించి అభ్యుదయం వైపు నడిపించే ఒక సైంటిస్ట్ అని, అజ్ఞానంతో అడుగులు వేసి స్కూల్ వాతావరణంలో కూర్చుంటే జ్ఞానంతో ప్రపంచానికి పరిచయం చేసేది ఈ గురువులని అన్నారు. అలాంటి గురువులను ప్రతి ఒక్కరిని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని, ఇలాంటి ఉపాధ్యాయులతో గడప ్డం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ పాఠశాల లో చదువుకున్న వారు ప్రభుత్వ రంగాల్లో, ప్రైవేట్ రంగాల్లో, రాజకీయ రంగాల్లో రానిస్తున్నమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# మొదటి వేయి రోజుల ప్రాధాన్యత పై అవగాహన



**మేడిపల్లి 29 ప్రజా జ్యోతి** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం రోజున ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో గర్భధారణ ప్రారంభం నుండి బిడ్డ రెండు సంవత్సరాలు పూర్తి అయ్యేవరకు ఉన్న కాలం మొదటి వెయ్యి రోజుల ప్రాధాన్యత పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మకిలి దాసు మాట్లాడుతూ మాట్లాడుతూ గర్భధారణ ప్రారంభం నుండి బిడ్డ రెండు సంవత్సరాలు పూర్తయ్యే వరకు ఉన్న కాలమును మొదటి వెయ్యి రోజులు ముఖ్యమైనది అని తెలుపుతూ వీరు పోషకాహారం తీసుకోవడం గురించి వివరించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత గురించి, తల్లిపాల ప్రాముఖ్యత గురించి గర్భిణులకు వివరించి చెప్పడం జరిగింది. ఎన్ జి ఓ శ్యామల బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మకిలి దాసు, ఉప సర్పంచ్ తోపారపు అర్జున్, వార్డు సభ్యులు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమ, ఎన్ జీ ఓ శ్యామల, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ షైనీ, భాగ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్లు, మహిళా సంఘ సభ్యులు, బాలింతలు, కిషోర బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
## వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే -29(ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లాలో జూన్ 2వ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై జిల్లా ఎస్పీ మహేష్ బి గితే, సంబంధిత అధికారులతోశు క్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు పరేడ్ గ్రౌండ్ లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు , సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. వేడుకలకు సంబంధించి జెండా ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకల డయాస్, సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వేడుకల వద్ద వైద్య బృందాలచే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని. వేడుకలకు ఆహ్వాన పత్రాలు ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ అందాలని ఆదేశించారు. సిరిసిల్ల పట్టణంలోని స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు హాజరయ్యేలా మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్య అతిథి అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా తయారు చేయాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ముఖ్య అతిథి గౌరవ వందనం, ఇతర బందోబస్తు ఏర్పాటు పకడ్బందిగా చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, కలెక్టరేట్ ఏఓ రామ్ రెడ్డి, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంటలో ధర్నా పోస్టర్ ఆవిష్కరణ



ఇల్లందకుంట మండల కేంద్రంలో ఈరోజు విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జూన్ 5, 2036న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న ధర్నా కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి ఏభూషి శ్రీనివాస్ మాట్లాడుతూ, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు, ప్రజలు పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విద్యా విధానాలను వ్యతిరేకిస్తూ, ప్రతి ఒక్కరికీ సమాన విద్య అందించాలని కోరారు. ప్రైవేట్ విద్యకు ప్రోత్సాహం ఇస్తూ ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రజల్లో ప్రభుత్వ విద్యపై నమ్మకం తగ్గుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ప్రభుత్వం జారీ చేసిన జీవో 25ను వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు తస్మిన్ నజీమ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే గోపి, డిటిఎఫ్ మండల అధ్యక్షుడు సార్ల సంపత్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ వేణు, మండల ఉపాధ్యక్షులు జి ప్రకాష్, జె వీరాస్వామి, శ్రీనివాస్ రామ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**గంభిరావుపేట మే 29 ( ప్రజా జ్యోతి);** గంభీరావు పేట మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన బానోతు షర్మాన్, 55 సంవత్సరాలు శుక్రవారం చెరువులో చేపలు పట్టడానికి వెళ్లి కరెంట్ షాక్ పెట్టి ఆ విద్యుత్ ఘాతకానికే మృతి చెందాడని ఎస్సై పి. అనిల్ కుమార్ తెలిపారు మృ త దేహాన్ని పోస్ట్ మా ర్టం నిమిత్తం సిరిసి ల్ల ఏరియా ఆ సు పత్రికి తరలి ంచి కేసు న మోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.



# ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి


- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని పారదర్శకంగా , నిష్పాక్షికంగా నిర్వహించాలి
- ప్రతి ఇంటికి బీఎల్‌వో చేరుకొని పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలి
- డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి
- అభ్యంతరాలు, క్లెయిమ్‌లపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించాలి
- .రాజకీయ పార్టీలతో నిరంతర సమన్వయం కొనసాగించాలి
- ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన సీఈఓ



**పెద్దపల్లి, ప్రతినిధి మే-29 ప్రజా జ్యోతి;** ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం, మ్యాపింగ్ పురోగతిని సమీక్షించారు. జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ 1950 నుంచి ఇప్పటి వరకు దాదాపు 10 సార్లు ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో గతంలో 2002లో ఎస్ఐఆర్ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, డబుల్ ఎంట్రీల తొలగింపు జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించనున్నట్లు చెప్పారు. జూన్ 24 నుండి జూలై 25 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి అర్హ ఓటరిని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఒక కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చూడాలని, 1200 మంది ఓటర్ల సంఖ్య దాటితే కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి బీఎల్‌వో వద్ద ఎన్యుమరేటర్ ఫారాలు తగినంతగా అందుబాటులో ఉండేలా చూడాలని, ఎన్యుమరేషన్ సమయంలో ఎలాంటి ఆధారాలు చూపించాల్సిన అవసరం లేదని తెలిపారు. ప్రతి బీఎల్‌వోకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధివిధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణ పై పూర్తి అవగాహన, పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జూన్ 24 నుండి జూలై 25 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి అర్హ ఓటరిని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. డ్రాఫ్ట్ జాబితా విడుదల అనంతరం మ్యాపింగ్‌లో లోపాలు ఉంటే సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. భారత పౌరసత్వ నిబంధనల ప్రకారం అవసరమైన పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జూలై 1, 1987కు ముందు జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన ఆధార పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని, తల్లిదండ్రుల పత్రాలు అవసరం లేదన్నారు. జూలై 1, 1987 నుంచి డిసెంబర్ 2, 2004 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లి లేదా తండ్రి ఎవరి అయినా ఒకరి పత్రం సమర్పించాలని, డిసెంబర్ 2, 2004 తర్వాత జన్మించిన వారు తల్లిదండ్రుల ఇద్దరి పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, కొత్త క్లెయిమ్‌లు, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మాత్రమే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించాలని, ఎటువంటి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ జరుగుతుందని, సెప్టెంబర్ 28 వరకు వాటి పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితాను అక్టోబర్ 1న ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. మ్యాపింగ్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కేవలం ఇళ్ల గుర్తింపు, వ్యక్తుల గుర్తింపుకు మాత్రమే పరిమితం కావాలని స్పష్టం చేశారు. ప్రైవేట్ వ్యక్తులు ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహిస్తున్నారనే భావన ప్రజల్లో కలగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో పూర్తిస్థాయి నిష్పాక్షికత పాటించాలని తెలిపారు. అన్ని పార్టీలకు సమాన దూరంలో ఉండటమే కాకుండా, అది స్పష్టంగా కనిపించేలా అధికారులు వ్యవహరించాలని ఆదేశించారు. ముఖ్యంగా వీఐపీ, వీవీఐపీ ఓటర్ల పేర్ల మ్యాపింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రముఖుల పేర్లు మిస్ అయ్యాయనే వార్తలు రాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగుల పేర్లు కూడా తప్పనిసరిగా మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో లు బి. గంగయ్య, సురేష్, అందరు తహసిల్దార్ లు,సంబంధిత శాఖల అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతికర్‌కు విప్లవ జోహార్లు

**పెద్దపల్లి ప్రతినిధి మే 28 ప్రజా జ్యోతి;** ప్రముఖ అభ్యుదయవాది, హేతువాది, విరసం తొలి తరం నేత కామ్రేడ్ క్రాంతికర్ (మచ్చ లక్ష్మయ్య) మృతి సాహిత్య లోకానికి తీరని లోటని విప్లవ రచయితల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య పేర్కొన్నారు. వృత్తిరీత్యా హోమియోపతి వైద్యుడైన క్రాంతికర్ జీవితాంతం కమ్యూనిస్టు భావజాలంతో ప్రజా ఉద్యమాలకు అంకితమై పనిచేశారని తెలిపారు. నక్సల్బరి పత్రిక సంపాదకుడు చారు మజుందార్ విప్లవ పంథాను అనుసరిస్తూ ప్రశ్నించే గొంతుకగా నిలిచారని కొనియాడారు. ఖమ్మంలో విరసం తొలి మహాసభ నిర్వహణలో కీలక పాత్ర పోషించిన ఆయన, ఎమర్జెన్సీ కాలంలో పోలీసు నిర్బంధాలను ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. మూఢనమ్మకాల నిర్మూలన కోసం పెద్దఎత్తున ప్రచారాలు నిర్వహించిన క్రాంతికర్ 86 ఏళ్ల వయసులో అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని తెలిపారు.



## చనిపోయిన కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్



**బోయినిపల్లి,మే 29( ప్రజా జ్యోతి )** బోయినిపల్లి మండల దేశాయిపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త గోపు చిన్న రాజిరెడ్డి గత నాలుగు రోజులక్రితం స్వర్గస్తులైనారు శుక్రవారం నివాసంలో కుటుంబ సభ్యులు కుమారులు గోపు బాపు రెడ్డి , కృష్ణరెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఇందులో పాల్గొన్న గ్రామ సర్పంచ్ నిమ్మ భాగ్యలక్ష్మి ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, చింతపల్లి గుంటి శంకర్, చింతపల్లి వెంకట్ రెడ్డి, మానేరు లక్ష్మ రెడ్డి, చిందం రమేష్, అక్కెనపల్లి కర్ణాకర్, బత్తిని కమల్ గౌడ్, గురజల కోటి, బత్తిని హరీష్, గౌడ్, పెండ్యాల మహిపాల్ రెడ్డి, బత్తిని అనిల్ గౌడ్ , పొన్నాల మల్లేశం. కట్కూరి సుదర్శన్ , బూరుగు నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రూరల్ బిజెపి పై అవగాహన సదస్సు ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి




**వేములవాడ,మే.29, ప్రజాజ్యోతి.** వేములవాడ రూరల్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినా×=ప్రోగ్రాం పై కార్యకర్తలకు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి గోపాటి సురేంద్ర రావు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో ఉన్న బోగస్ ఓట్లను గుర్తించి వాటిని తీసే విధంగా బూత్ అధ్యక్షులు బి ఎల్ ఏ 2 లు ప్రతి ఒక బీజేపీ కార్యకర్త పని చేయాలని తెలిపారు. అనంతరం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం కారణంగా రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ వేములవాడ రూరల్ పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దారు గారి కార్యాలయన్నీ ముట్టడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు పరమేష్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు విషయమై తాసిల్దారు గారికి వినతి పత్రం ఇచ్చి 10 రోజులు పూర్తవుతున్న ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం బాధాకరమని వర్షాలు కురిసే పరిస్థితులు ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని లేనియెడల రాబోయే రోజులు బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు జంకె మధు సందే సారి మల్లికార్జున్ మండల ప్రధాన కార్యదర్శి వనపర్తి పరశురాములు మండల ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య నల్ల వెంకటరెడ్డి లింగంపల్లి కిషోర్ జంగం వంశీ సామోజి గౌతమ్ కొత్తపల్లిగంగాధర్ సారా నర్సయ్య లింగంపల్లి రాజు లింగంపల్లి రవీందర్ నేదురి లక్ష్మణ్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వీఓఏల ఆరు డిమాండ్లు వెంటనే అమలు చేయాలి ముస్తాబాద్‌లో నిరవధిక సమ్మెకు బీఆర్ఎస్ నాయకుల సంఘీభావం



ముస్తాబాద్, మే 29 (ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ ఐకేపీ వీఓఏల సంయుక్త చర్యా సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా వీఓఏలకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వీఓఏలు కోరుతున్న ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వీఓఏలు చాలా కాలంగా న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు సర్వర్ పాషా, పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కొండ శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు మెంగని మనోహర్, మండల యువజన అధ్యక్షులు శీలం స్వామి, మాజీ పట్టణ అధ్యక్షులు గూడూరి భరత్, కోడె శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కొమ్మెట రాజామల్లు, సోషల్ మీడియా వారియర్స్ పరిదిపేట వెంకటేష్, గన్నే స్వామి, వంగూరి దిలీప్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐతరాజుపల్లిలో నిక్షయ్ శివిర్ -- 130 మందికి టీబీ స్క్రీనింగ్ పరీక్షలు



సుల్తానాబాద్ మే 29 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండలంలోని ఐతరాజుపల్లి గ్రామంలో టీబీ రహిత సమాజ నిర్మాణ లక్ష్యంతో నిక్షయ్ శివిర్ నిర్వహించారు. గర్రెపల్లి పీహెచ్‌సీ, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ దీకొండ భూమేష్ సహకారంతో అధునాతన ఎక్స్‌రే పరికరం ద్వారా ఛాతి ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 130 మంది గ్రామ ప్రజలకు టీబీ స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. ప్రజలు ఆరోగ్య పరీక్షలను వినియోగించుకుని వైద్యసిబ్బంది సూచనలు పాటించాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దీకొండ భూమేష్, వార్డు సభ్యులు ఎర్రం రమణారెడ్డి, గుడాల మారుతి, న్యాతరి అరవింద్, ఎర్రం రమ్య, మాజీ వార్డు సభ్యుడు రమణాచారి, సబ్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ సంతోష్, ఏఎన్ఎంలు షబానా, భూలక్ష్మి, ఆశా కార్యకర్తలు ప్రమీల, కవిత, జమున, స్వరూప, సరోజన, హెచ్‌వి రాజేశ్వర్‌రావు, పీహెచ్ఎన్ భారతి, అనిత, ఎక్స్‌రే టెక్నీషియన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 2 నాటికి ఇందిరా మహిళా శక్తి భవనం ప్రారంభానికి సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
### ..రాఘవపూర్‌లో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవనం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి, మే-29 ప్రజా జ్యోతి:** జూన్ 2 నాటికి ఇందిరా మహిళా శక్తి భవనం ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి మండలం రాఘవపూర్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి జిల్లా స్థాయి భవనం పనులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ మహిళా సంఘాలకు సొంతంగా భవనం ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జిల్లా స్థాయి ఇందిరా మహిళా శక్తి భవనాన్ని నిర్మిస్తోందని తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నూతన భవనాన్ని ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. భవనంలో తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, సమావేశాల నిర్వహణకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, ప్రతి పనిని పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. భవన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. మహిళా సంఘాల అభివృద్ధికి ఉపయోగపడేలా జిల్లా స్థాయి ఇందిరా మహిళా శక్తి భవనంలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి జూన్ 2న ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు ఈ పర్యటనలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, ఈఈ పంచాయతీరాజ్ శంకరయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పీఎంజే రాబరీ కేసులో సంచలన మలుపు



### - కాల్పులు, దోపిడీకి సూత్రధారి సుభోధ్ సింగ్ అరెస్ట్
### - బీహార్ జైలు నుంచి పీటీ వారెంట్‌పై కరీంనగర్‌కు తరలింపు

**కరీంనగర్ క్రైం, మే 29, ప్రజాజ్యోతి:** కరీంనగర్ నగరాన్ని ఉలిక్కిపడేలా చేసిన పీఎంజే జ్యువెలరీ రాబరీ కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఈ నెల 3వ తేదీన పట్టణంలోని ప్రముఖ పీఎంజే జ్యువెలరీ షోరూమ్‌లో ఉద్యోగులపై కాల్పులు జరిపి, భారీ స్థాయిలో దోపిడీకి పాల్పడిన కేసులో ప్రధాన నిందితుడు, సూత్రధారి అయిన సుభోధ్ సింగ్‌ను కరీంనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయాన్ని శుక్రవారం పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అధికారికంగా వెల్లడించారు. బీహార్ రాష్ట్రంలోని పూర్ణియా జైలులో ఉన్న సుభోధ్ సింగ్‌పై పలు రాష్ట్రాల్లో వివిధ కేసులు నమోదై ఉన్నాయని, అతడిని కస్టడీలోకి తీసుకోవడం కోసం ఆరు కోర్టుల పరిధిలో పీటీ వారెంట్లు పొందినట్లు తెలిపారు.

**సినిమా స్టైల్లో ఆపరేషన్...**

సుభోధ్ సింగ్‌ను కరీంనగర్‌కు తీసుకురావడం కోసం ప్రత్యేక పోలీసు బృందం బీహార్ వెళ్లి పలు రోజుల పాటు న్యాయపరమైన ప్రక్రియ పూర్తి చేసింది. అన్ని కోర్టుల అనుమతులు పొందిన అనంతరం పూర్ణియా జైలు నుంచి అతడిని కఠిన భద్రత మధ్య కస్టడీలోకి తీసుకుని ప్రత్యేక బృందం గురువారం రాత్రి కరీంనగర్‌కు తరలించింది. అర్ధరాత్రి సమయంలో నిందితుడిని మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచిన పోలీసులు, కేసు తీవ్రతను కోర్టుకు వివరించారు. అనంతరం కోర్టు రిమాండ్ విధించడంతో సుభోధ్ సింగ్‌ను జైలుకు తరలించారు.

**దోపిడీ వెనుక పెద్ద ముఠా..?**

పీఎంజే రాబరీ కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దోపిడీ సమయంలో ఉద్యోగులపై కాల్పులు జరపడం, ప్రణాళికాబద్ధంగా నేరాన్ని అమలు చేయడం, నిందితుల పరారీ తీరు చూస్తే ఇది అంతర్రాష్ట్ర ముఠా పని అయి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే పలు కీలక ఆధారాలు సేకరించిన పోలీసులు, సుభోధ్ సింగ్‌ను కస్టడీలోకి తీసుకుని విచారిస్తే మరింత కీలక సమాచారం వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. దోపిడీలో పాల్గొన్న ఇతర సభ్యులు ఎవరు..? ఆయుధాలు ఎక్కడి నుంచి వచ్చాయి..? దోచుకున్న బంగారం, నగదు ఎక్కడికి తరలించారు..? అనే అంశాలపై పోలీసులు లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

**వారం రోజులు పోలీసు కస్టడీకి పిటిషన్...**

కేసులోని పూర్తి వివరాలు రాబట్టేందుకు, ఇతర నిందితుల ఆచూకీ కనుగొనేందుకు, దోపిడీ సొత్తు స్వాధీనం చేసుకునేందుకు సుభోధ్ సింగ్‌ను వారం రోజుల పాటు పోలీసు కస్టడీకి అప్పగించాలని కోరుతూ కరీంనగర్ కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. కస్టడీ లభిస్తే మరిన్ని సంచలన విషయాలు బయటపడే అవకాశం ఉందని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. కేసు దర్యాప్తు వేగంగా కొనసాగుతోందని, త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామని సీపీ తెలిపారు.

**కరీంనగర్‌లో హై అలర్ట్...**

ఈ కేసు నేపథ్యంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ప్రధాన నగర ప్రాంతాలు, జ్యువెలరీ షాపులు, వ్యాపార కేంద్రాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. పీఎంజే రాబరీ కేసులో ప్రధాన నిందితుడు పట్టుబడటంతో నగర ప్రజల్లో కొంత ఊరట నెలకొన్నప్పటికీ, ఈ కేసు వెనుక ఉన్న పూర్తి నెట్‌వర్క్ బయటపడే వరకు పోలీసులు అప్రమత్తంగానే వ్యవహరిస్తున్నారు.

# బిజెపి-బీఆర్ఎస్ పార్టీలకు రైతుల గురించి మాట్లాడే హక్కు లేదు

- రైతు పండించిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తాం
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు





**మంథని, మే 29 (ప్రజాజ్యోతి):** రైతులు పండించిన ప్రతి వరి ధాన్యం గింజను కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. మంథని వ్యవసాయ మార్కెట్ యార్డులోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ వర్షాలు చెప్పి రావు కానీ ప్రతిపక్ష నాయకులకు చెప్పి వస్తున్నాయేమో వర్షాలు అని ఎద్దేవ చేశారు. రైతుల పై రాజకీయం చేస్తున్నారని, ఇప్పటికే అధిక సంఖ్యలో రైతులకు వరి పంట వచ్చిందని ప్రభుత్వం వెంట వెంటనే కొనుగోలు చేసిందన్నారు. రైతులు అధైర్య పడవద్దు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వ గోదాములు సరిపోకపోతే ప్రైవేట్ గోదాములు ఉపయోగిస్తామన్నారు. తడిసిన ధాన్యం సైతం కొనుగోలు చేస్తామని, బిజెపి-బీఆర్ఎస్ పార్టీలకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యవసాయం అంటే పండుగ అన్నారు. వరి పంట వేయకూడదని సామాజిక మధ్యమాలలో వస్తున్న వార్తలకు ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదన్నారు. వాణిజ్య పంటలు పండించడం ద్వారా రైతులకు అధిక లాభం వస్తుందని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నరని ఆ దిశగా రైతులు పంటలు వేయాలన్నారు. రైతులు పొలాలలో వరి కొయ్యలను, గడ్డిని కాల్చడం వలన కాలుష్యం ఏర్పడుతుందని, ఇతర రైతులకు ఇబ్బందులు కలుగుతుందని, ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను పాటించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ కిరణ్ గౌడ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# వి వో ఏ నిరవదిక దీక్ష కు బీజేపీ మద్దతు



**బోయినిపల్లి,మే29 (ప్రజా జ్యోతి )** బోయినిపల్లి మండలం తెలంగాణలో వివో ఏ ల నిరవధిక నిరాహార దీక్షకు మద్దతు తెలుపుతూ బోయిని పల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న వివో ఏ ల నిరవధిక నిరాహార దీక్షకు భారతీయ జనతా పార్టీ బోయిని పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఎడపల్లి పరుశురామ్ నాయకత్వంలో సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఎడపల్లి పరుశురామ్ మాట్లాడుతూ “ప్రభుత్వం వెంటనే వివో ఏ ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి. గ్రామస్థాయిలో ప్రజలకు సేవలు అందిస్తున్న వి ఓ ఏ ల సమస్యలను నిర్లక్ష్యం చేయడం బాధాకరం. ఉద్యోగ భద్రత, వేతనం, పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఈ నిరవధిక నిరాహార దీక్ష పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి. ప్రజా సేవకుల ఆవేదనను అర్థం చేసుకుని వెంటనే చర్చలు జరిపి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి మండల ప్రధాన కార్యదర్శిలు రాజేంద్రప్రసాద్, మెరుపుల గంగాధర్ గౌడ్ , మండల ఉపాధ్యక్షులు ఇల్లందుల బాలయ్య , పసికంటి వెంకటేశం యువమోర్చా మండల అధ్యక్షులు మిరియాల శరత్ చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు భూమ్ రెడ్డి, తుమ్మనపల్లి కిరణ్, బూత్ అధ్యక్షులు ముస్కు విజయేందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, వివో ఏ లు పాల్గొన్నారు.

# బాలసదన్, వికలాంగుల భవనాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు

**సుల్తానాబాద్, మే 29 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి ఎలాంటి లోటు లేకుండా కోట్లాది రూపాయలతో పనులు చేపడుతున్నామని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలో రూ. 2.08 కోట్ల వ్యయంతో నిర్మించిన బాలసదన్, మానసిక వికలాంగుల అదనపు భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వృద్ధాశ్రమం, బాలసదన్, మానసిక వికలాంగుల భవనాలను ప్రశాంత వాతావరణంలో అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. అవసరమైన అదనపు నిధులను కూడా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కార్యాలయాలను తరలించుకుపోయారని విమర్శించారు. రైతుల వరి, మక్కల కొనుగోళ్లలో ప్రభుత్వం ముందుంటోందని, ప్రతిపక్షాల విషప్రచారాన్ని ప్రజలు నమ్మడం లేదన్నారు. భవిష్యత్తులో కార్పొరేట్ స్థాయి ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.



ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాశ్‌రావు, వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు చిలక సతీష్, కౌన్సిలర్లు, అధికారులు ప్రజాప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆకలి నిర్మూలన -- ఆరోగ్య శ్రేయస్సు లక్ష్యాలతో సేవా కార్యక్రమం



**ముస్తాబాద్, మే 29( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామంలో ఉన్న అన్నపూర్ణ అమ్మ ఫౌండేషన్‌లో హైదరాబాద్ యూత్ అసెంబ్లీ శఎ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించబడింది. రూ. 29,800 వ్యయంతో చేపట్టిన ఈ కార్యక్రమం సుస్థిర అభివృద్ధి లక్ష్యం -- 2 “ఆకలి నిర్మూలన” మరియు సుస్థిర అభివృద్ధి లక్ష్యం -- 3 “మంచి ఆరోగ్యం మరియు శ్రేయస్సు”కు అనుగుణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భోజన సేవలను మరింత సులభతరం చేయడానికి ప్లేట్లు, గ్లాసులు అందించగా, అక్కడి నివాసితుల సౌకర్యార్థం కుర్చీలు మరియు ఒక టేబుల్‌ను అందజేశారు. సమాజ సేవ పట్ల యువతకు ఉన్న బాధ్యతను హైదరాబాద్ యూత్ అసెంబ్లీ శఎ సభ్యులు ఈ కార్యక్రమం ద్వారా మరోసారి చాటిచెప్పారు.

# నేడే చిన్న రాతుపల్లి గ్రామంలో అంటరానితనం నిర్మూలన కార్యక్రమం.

## తహసిల్దార్ రాపల్లి.రాముడు



**కాల్వ శ్రీరాంపూర్ మే 29 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని చిన్న రాతుపల్లి గ్రామంలో. మే 30 శనివారం రోజున. అంటరానితనం నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు. తహసీల్దార్ రేపల్లి రాముడు శుక్రవారం రోజున తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఆయన సూచించారు.

# స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నల్ల వెంకటరెడ్డికి ఘన సన్మానం



**కరీంనగర్ కలెక్టరేట్,మే 29( ప్రజాజ్యోతి )** తాసిల్దార్గా విధులు నిర్వహిస్తూ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందిన నల్ల వెంకటరెడ్డి ని కరీంనగర్ ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల వెంకటరెడ్డికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నల్ల వెంకటరెడ్డి రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదోన్నతులు అందుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పరిపాలనలో ప్రజలకు, ఉద్యోగులకు మరింత మెరుగైన సేవ కోరారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ



మంథని, మే 29 (ప్రజాజ్యోతి): మంథని మండలం కన్నాల గ్రామంలోని ఊర చెరువులో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పూడికతీత పనులు చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు గ్రామపంచాయతీ తరపున సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ గట్టయ్యయాదవ్ వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీ కూలీలు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాదె దివ్య సంజీవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మధుకర్, ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## బిజిగిరి దర్గాను అభివృద్ధి కి కృషి చేస్తాం

**– దర్గాకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం**

**– దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించి, చాధర్ సమర్పించిన ప్రణవ్**



జమ్మికుంట, మే29 ( ప్రజాజ్యోతి ): జమ్మికుంట మండల పరిధిలోని బిజిగిరి షరీఫ్ దర్గాలో ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పేర్కొన్నారు. శుక్రవారం రోజున బిజిగిరి షరీఫ్ దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చాధర్ సమర్పించారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ వారు ఘన స్వాగతం పలికారు. కరీంనగర్ జిల్లా నుండే కాక ఇతర జిల్లాల నుండి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి ఈ దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని, దర్గాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ప్రణవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# దళిత నాయకులు కాంపెల్లి పోచయ్యకు పరామర్శ

ధర్మారం, మే29(ప్రజా జ్యోతి న్యూస్): ధర్మారం మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన సీనియర్ దళిత నాయకుడు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంపెల్లి పోచయ్యకు ఇటీవల కుడి చేతికి శస్త్రచికిత్స జరిగింది. ప్రస్తుతం ఆయన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా శుక్రవారం పలువురు దళిత నాయకులు, సామాజిక కార్యకర్తలు ఆయన నివాసానికి వెళ్లి ఆత్మీయంగా పరామర్శించారు. ఈ సందర్భంగా పోచయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సమాజ సేవలో ఆయన చేస్తున్న కృషిని కొనియాడుతూ, ప్రజలకు ఆయన సేవలు మరింత అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు జ్యోతిబాపులే జాతీయ అవార్డు గ్రహీతలు సుంచు మల్లేశం, కొక్కుల రామనారాయణ, ఉమ్మడి వెల్గటూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు



వడకాపురం రవి, దళిత నాయకులు నెరువట్ల మల్లయ్య, నెరువట్ల రాజయ్య, స్వామి, పుల్లకొల్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో శ్రీ సాయి రెస్టారెంట్ మూసివేత

**– నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు**

**జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి అంకిత్ రెడ్డి**



మంథని, మే 29 (ప్రజాజ్యోతి): మంథని మున్సిపాలిటి పరిధి మార్కెట్ ప్రాంతంలోని శ్రీ సాయి ఫ్యామిలీ రెస్టారెంట్, మెస్ ప్రాంగణాన్ని తనిఖీని చేయగా నిబంధనలు పాటించక పోవడంతో మూసివేసినట్లు పెద్దపల్లి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి వి. అంకిత్ రెడ్డి తెలిపారు. రెస్టారెంట్‌ను గత ఏప్రిల్ నెలలోనే తనిఖీ చేసి అవసరమైన మార్పులు సూచించబడినప్పటికీ, ఎటువంటి మార్పులు చేయలేదన్నారు. శుక్రవారం నిర్వహించిన తనిఖీలో వంటగది పూర్తిగా అపరిశుభ్ర పరిస్థితుల్లో నిర్వహిస్తున్నట్లు గుర్తించబడిందని, వంటగదిలో సరైన గాలి ప్రసరణ (వెంటిలేషన్) లేకపోవడం గమనించామన్నారు. వంట చేసే ప్రదేశం శుభ్రంగా లేకపోవడం గుర్తించామని, వంటగది గోడలు, పైకప్పు, ఎగ్జాస్ట్ ప్రాంతం మొత్తం ఆవిరై పేరుకుపోయిన నూనె మురికి



పదార్థాలతో నిండిపోయినట్లు తెలిపారు. పాత, పగిలిపోయిన ప్లాస్టిక్ డబ్బాలను కిరాణా సరుకులు, మసాలా పదార్థాల నిల్వకోసం మళ్లీ మళ్లీ ఉపయోగిస్తున్నట్లు గుర్తించామని, వంటగదిలోని డ్రైనేజ్ లైన్ దెబ్బతిన్న స్థితిలో ఉన్నట్లు వెల్లడించారు. ఆహార తయారీ కార్మికులు హెడ్ క్యాప్స్, గ్లవ్స్ ఉపయోగించకుండా పనిచేస్తున్నట్లు గమనించామని, అధిక పరిమాణంలో మసాలా పేస్టులు, అల్లం-వెల్లుల్లి పేస్టులు తయారు చేసి ఫ్రీజర్‌లో సరైన నిర్వహణ లేకుండా నిల్వ చేసినట్లు గుర్తించామన్నారు. పై ఉల్లంఘనలను దృష్టిలో ఉంచుకొని, సంబంధిత రెస్టారెంట్‌ను తాత్కాలికంగా మూసివేయడం జరిగిందని, ఫుడ్ సేఫ్టీ అధికారుల సూచనల మేరకు అవసరమైన మార్పులు చేసిన తర్వాత మాత్రమే తిరిగి ప్రారంభించడానికి అనుమతి ఇవ్వబడుతుందన్నారు. పై పేర్కొన్న రెస్టారెంట్‌తో పాటు మార్కెట్ ప్రాంతంలోని కిరాణా దుకాణాలను కూడా ఫుడ్ సేఫ్టీ అధికారి తనిఖీ చేసి, శాంపిల్స్ సేకరించి ల్యాబరేటరీ పరిశీలించనున్నట్లు జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి వి. అంకిత్ రెడ్డి తెలిపారు.

## సేవా కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ వేదిక : జిల్లా గవర్నర్ సింహరాజు కోదండరాములు

రాయికల్, మే 26 (ప్రజా జ్యోతి)సమాజ సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక అని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ సింహరాజు కోదండరాములు అన్నారు. శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ రాయికల్ ఆధ్వర్యంలో దాతలు ఎనగంటి రాములు, తంగెళ్ల రమేష్ సహకారంతో ఏర్పాటు చేసిన రెండు నూతన బాడీ ఫ్రీజర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడిన జిల్లా గవర్నర్ సింహరాజు కోదండరాములు, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు ఉపయోగపడే విధంగా ముందుకు సాగాలని సభ్యులకు సూచించారు. అలాగే ఇటీవల ఎన్నికైన రాయికల్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్ కుమార్, ప్రధాన కార్యదర్శి బొడుగం అంజి రెడ్డి, కోశాధికారి బెక్కం తిరుపతి, జిల్లా కోఆర్డినేటర్ రమేష్, చార్టెడ్ ప్రెసిడెంట్ లయన్ మోర హనుమాన్లు, డీసీలు బత్తిని భూమయ్య, మేకల రమేష్, కాటిపల్లి రాంరెడ్డి, రాయికల్ మున్సిపల్ చైర్మన్ కటకం



రవి, వైస్ చైర్మన్ సౌజన్య శ్రీధర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్, దాసరి గంగాధర్, ఆది రెడ్డి, గంప ఆనందం, వాసం ప్రసాద్, బొమ్మకంటి నవీన్, సుధ వేణి మురళి, కురుమ సుదర్శన్ రెడ్డి, కొయ్యడి మైపాల్ రెడ్డి, గంట్యాల ప్రవీణ్, కనపర్తి శ్రీనివాస్, వాసం స్వామి, సామల లక్ష్మీనారాయణ, ఆడెపు రాంప్రసాద్, ఎర్ర సుమన్, జిల్లాల సూర్యం రెడ్డి, సాంబారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.